పేదల సంక్షేమానికే 'ప్రజాపాలన'

మాట్లాడుతున్న నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి

పెద్దశంకరంపేట, డిసెంబర్ 28: పేదలకు సంక్షేమ ఫలాలు అందించేందుకే ప్రజాపాలన కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. గురువారం బద్దారం గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామమని తెలిపారు. కార్యక్రమంలో డీఎఫ్‌వో రవిప్రసాద్, తహసీల్దార్ గ్రేసీ బాయి,ఆర్ఐ శరనప్ప, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాయిని మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

చిత్తారమ్మదేవి జాతరలో ఎమ్మెల్యే

ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డికి స్వాగతం పలుకుతున్న సభ్యులు

నర్సాపూర్, డిసెంబర్ 28: మండల పరిధిలోని బ్రాహ్మణపల్లిలో జరుగుతున్న చిత్తారమ్మదేవి జాతర ఉత్సవాల్లో గురువారం ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన కమిటీ సభ్యులు ఆమెకు ఘనంగా స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.

నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ

రైస్‌మిల్ అసోసియేషన్ రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి గురువారం నర్సాపూర్ పట్టణంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నయీమొద్దీన్, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు మన్సూర్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు భిక్షపతి, పీఏసీఎస్ చైర్మన్ రాజుయాదవ్, రైస్‌మిల్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

ఉపాధిహామీ పనులపై గ్రామ సభ

చిలిపిచెడ్, డిసెంబర్ 28: ఉపాధిహామీ పనుల్లో అందరికీ పని కల్పించాలని సర్పంచ్ స్వరూపావిఠల్ అన్నారు. గురువారం మండలంలోని గౌతాపూర్‌లో ఉపాధిహామీ పనులపై గ్రామసభ నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి దుర్గా, ఫీల్డ్‌అసిస్టెంట్ మాన్సింగ్‌నాయక్, టీఏ, గ్రామస్తులు పాల్గొన్నారు.

బాధితులకు నష్టపరిహారం అందజేత

మెదక్ అర్బన్, డిసెంబర్ 28: మోటారు వెహికల్ యాక్సిడెంట్ కేసులో బాధితులకు నష్టపరిహారాన్ని జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి.లక్ష్మీశారద అందజేశారు. గురువారం జిల్లా న్యాయస్థానముల సముదాయంలో రోజువారీ లోక్ అదాలత్ కార్యక్రమంలో భాగంగా ఇరుపక్షాల వారు రాజీ చేసుకోవడంతో బాధితులకు రూ.9లక్షలను శ్రీరామ్ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ బాధితులకు నష్ట పరిహారం ఇచ్చినట్లు తెలిపారు. ఇన్సూరెన్స్ అడ్వకేట్ రాజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

భరోసా కేంద్రంలో ఉద్యోగ అవకాశాలు

మెదక్ అర్బన్, డిసెంబర్ 28: మెదక్ భరోసా కేంద్రంలో కౌన్సెలర్, కోఆర్డినేటర్ పోస్టుకోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మెదక్ అదనపు ఎస్పీ మహేందర్ గురువారం ప్రటనలో తెలిపారు. కాంట్రాక్ట్ ప్రాతిపదికన మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు పేర్కొన్నారు. అభ్యర్థులు బయోడేటా, ఎడ్యుకేషన్ సర్టిఫికెట్స్, అనుభవ సర్టిఫికెట్‌తోపాటు అడిగిన అన్ని పత్రాలు అవుసులపల్లి వద్ద గల జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఇన్‌వార్డ్ సెక్షన్‌లో ఈ జనవరి 10వ తేదీ సాయంత్రం 5గంటల్లోగా అందజేయాలని సూచించారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

రామాయంపేట, డిసెంబర్ 28: తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సమగ్రశిక్ష కాంట్రాక్టు ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో రామాయంపేటకు వచ్చిన ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌కు గురువారం వినతిపత్రం అందించారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినట్లు జేఏసీ జిల్లా అధ్యక్షుడు సంతోష్, సభ్యులు ఆకుల రాజు, ప్రవీణ్, రజిత, వినోద, కనకరాజు, శ్రీకాంత్ రాజయ్య, మల్లేశం తెలిపారు.

ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత

చిన్నశంకరంపేట, డిసెంబర్ 28: ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత నెలకొంటుందని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ తెలిపారు. గురువారం చిన్నశంకరంపేట అయ్యప్ప ఆలయం వద్ద నిర్వహించిన అయ్యప్ప మండల పూజలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

ఆరు గ్యారెంటీలను అమలు చేస్తాం

ఎల్లాపూర్‌లో మాట్లాడుతున్న మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు

మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు

పాపన్నపేట, డిసెంబర్ 28: ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలతోపాటు ఇచ్చిన అన్ని హామీలను వందశాతం నెరవేరుస్తామని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్‌రావు అన్నారు. మండలపరిధిలోని ఎల్లాపూర్ గ్రామంలో నిర్వహించిన అభయహస్తం దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమానికి కలెక్టర్ రాజర్షిషాతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు ప్రతిఒక్కరికీ చేరేలా చర్యలు తీసుకుంటామన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ ఐదు పథకాలకు సంబంధించి జనవరి 6వ తేదీ వరకు ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తామన్నారు. అనంతరం కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ చందనాప్రశాంత్ రెడ్డి, సర్పంచ్ ప్రభాకర్‌రెడ్డి, మండల ప్రత్యేక అధికారి సతీశ్‌కుమార్, తహసీల్దార్ లక్ష్మణ్‌బాబు, పార్టీ మండల అధ్యక్షుడు గోవింద్‌నాయక్, మండల కోఆప్షన్ సభ్యుడు గౌస్ పాషా, పాపన్నపేట ఎంపీటీసీ ఆకుల శ్రీనివాస్, జిల్లా అధికార ప్రతినిధి శెట్టి శ్రీకాంత్, ఉప సర్పంచ్ అజయ్ పాల్గొన్నారు.

రామాయంపేటను ఆదర్శంగా తీర్చిదిద్దుదాం

రామాయంపేట, డిసెంబర్ 28: రామయంపేట మండలాన్ని ఆదర్శంగా తీర్చి దిద్దుదామని, పార్టీలను పక్కనపెట్టి కలిసి పని చేద్దామని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ అన్నారు. సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గురువారం ఎంపీపీ నార్సింసేట భిక్షపతి, ఎంపీడీవో ఉమాదేవి అధ్వర్యంలో రామాయంపేట ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశానికి హాజరయ్యారు. ఎమ్మెల్యే రోహిత్ చేతులమీదుగా తహసీల్దార్ రజినీకుమారి 57 కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. యాసంగికి విత్తనాలు, ఎరువులు రైతులకు సిద్ధంగా ఉన్నాయని వ్యవసాయశాఖ అధికారి రాజ్‌నారాయణ తెలిపారు. ప్రతి మంగళవారం ఆరోగ్య కేంద్రాల్లో వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామని వైద్యురాలు హరిప్రియ పేర్కొన్నారు. డీ.ధర్మారం, రామాయంపేట ఆరోగ్య కేంద్రాల్లో 54 రకాల వైద్య పరీక్షలు చేస్తున్నట్లు తెలిపారు. గ్రామాల్లో ఇంటింటికీ భగీరథ నీటిని అందిస్తున్నామని భగీరథ అధికారి కిరణ్, మెరుగైన విద్యనందిస్తున్నామని మండల ఇన్‌చార్జి విద్యాధికారి అయిత శ్రీనివాస్ తెలిపారు. బస్సుల సంఖ్యను పెంచాలని ఎంపీటీసీ నాగులు సభ దృష్టికి తెచ్చారు. ఎంపీపీ నార్సింపేట భిక్షపతి, జడ్పీటీసీ సంధ్య, వైస్ ఎంపీపీ ముస్కుల ప్రవంతి, తహసీల్దార్ రజినీకుమారి, ఎంపీడీవో ఉమాదేవి, ఆయా గ్రామాల ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, పంబాల జ్యోతి, పాకాల లత, బుజ్జి, భాగ్యమ్మ, మల్లన్నగారి నాగులు, జ్యోతి, శ్యాములు, సుభాష్, సంధ్య, మల్లేశం, సురేష్ ఉన్నారు.

'ప్రజాపాలన' ప్రారంభం

జిల్లాలో ప్రజాపాలన కార్యక్రమం గురువారం ప్రారంభమైంది. ఆరు గ్యారెంటీలకు సంబంధించి అభయహస్తం దరఖాస్తుల స్వీకరణకు గ్రామాలు, పట్టణాల్లో ప్రత్యేక పర్యాట్లు చేశారు. మహిళలు, పురుషులకు ప్రత్యేక కౌంటర్లు పర్యాటు చేసి వారి నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ ప్రక్రియ జనవరి 6వరకు కొనసాగుతుందని, ప్రజలు ఆందోళన చెందొద్దని అధికారులు సూచించారు.

- నమస్తే తెలంగాణ నెట్‌వర్క్, డిసెంబర్ 28

నర్సాపూర్: ఆవంచలో ప్రజాపాలనను ప్రారంభిస్తున్న ఎంపీపీ జ్యోతీసురేశ్‌నాయక్, కాంగ్రెస్ నాయకులు

తూప్రాన్: దరఖాస్తులు స్వీకరిస్తున్న చైర్మన్ రాఘవేందర్ గౌడ్

రామాయంపేట: మాట్లాడుతున్న చైర్మన్ జితేందర్‌గౌడ్

ప్రజాపాలనను సద్వినియోగం చేసుకోవాలి

మాట్లాడుతున్న మంత్రి దామోదర రాజనర్సింహ

రేగోడ్, డిసెంబర్ 28: మండల పరిధిలోని లింగంపల్లిలో గురువారం ప్రజాపాలన కార్యక్రమాన్ని మంత్రి దామోదర రాజనర్సింహ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించి ప్రజల నుంచి అభయహస్తం దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీలను తప్పక అమలు చేస్తామన్నారు. జనవరి 6వరకు కొనసాగనున్న ప్రజాపాలనను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎంపీ సురేశ్‌శెట్కార్, కలెక్టర్ రాజర్షిషా, డీపీవో సాయిబాబా, మెదక్ జిల్లా వైద్యాధికారి చందునాయక్, ఆర్డీవో అంబదాస్ పాల్గొన్నారు.

రాములోరి అక్షింతల శోభాయాత్ర

రామాయంపేట, డిసెంబర్ 28: అయోధ్య రామయ్య అక్షింతలను రామాయంపేటలో గురువారం గురుస్వామి, మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్‌గౌడ్, వీహెచ్‌పీ జిల్లా అధ్యక్షుడు పబ్బ సత్యం, కార్యదర్శి మల్లేశం ఆధ్వర్యంలో శోభాయాత్ర నిర్వహించారు. ప్రతి ఇంటికీ అక్షింతలను చేరవేస్తామన్నారు.

పెండింగ్ జీతాలు చెల్లించాలి

నర్సాపూర్, డిసెంబర్ 28: నర్సాపూర్ పట్టణంలోని రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో విధులు నిర్వర్తిస్తున్న సిబ్బంది పెండింగ్ జీతాలను చెల్లించాలని గురువారం ఆర్డీవో శ్రీనివాసులుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్డీవో కార్యాలయంలో విధులు నిర్వర్తిస్తున్న జూనియర్ అసిస్టెంట్, రికార్డ్ అసిస్టెంట్, ఆఫీస్ సబార్డినేట్లకు ఐదు నెలలుగా జీతాలు రావడం లేదని వాపోయారు. ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఐడీలు, జీతాలు ఇచ్చేవరకు విధులకు హాజరుకామని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఇప్పటికైనా జీతాలు చెల్లించి ఆదుకోవాలని వేడుకున్నారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

రామాయంపేట, డిసెంబర్ 28: రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన ఘటన రామాయంపేట మండలం సుతారిపల్లి క్రాస్‌రోడ్డులో గురువారం చోటుచేసుకున్నది. కుటుంబసభ్యుల కథనం ప్రకారం.. రామాయంపేట మండలం డి.ధర్మారం గ్రామానికి చెందిన గుజ్జ సురేశ్(23)తన బైక్‌పై డి.ధర్మారం నుంచి రామాయంపేటకు వస్తుండగా సుతారిపల్లి క్రాస్‌రోడ్డు వద్ద ఎదురుగా వస్తున్న బైక్ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో సురేశ్ అక్కడికక్కడే మృతి చెందాడు. సురేశ్ తండ్రి నెల రోజుల క్రితం గుండెపోటుతో మృతి చెందాడు. ఒకే నెలలో తండ్రీకొడుకు మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. మృతుడి కుటుంబీకులు శోకసంద్రంలో మునిగిపోయారు. ఈ విషయమై పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

జీవితంపై విరక్తి చెంది వ్యక్తి ఆత్మహత్య

నిజాంపేట, డిసెంబర్ 28: భూతగాదా, ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని తిప్పనగుల్ల గ్రామంలో గురువారం చోటు చేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన బెల్లం మల్లయ్య(53) ఐదేండ్లుగా భూమి విషయంలో పాలెవారితో తగాదా జరిగి కేసు కోర్టులో ఉంది. వానకాలంలో వరి సాగు చేయగా దిగుబడి అంతంతమాత్రమే రావడంతో అప్పులపాలయ్యాడు. ఈ విషయాల పట్ల తీవ్ర మనస్తాపం చెందిన మల్లయ్య గురువారం ఊరి బయట చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి భార్య బీరవ్వ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రామాయంపేట ప్రభుత్వ దవాఖానకు తరలించారు.

యువకుడు అదృశ్యం

నిజాంపేట, డిసెంబర్ 28: ఓ యువకుడు అదృశ్యమైన ఘటన మండలంలోని చల్మెడలో గురువారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... గ్రామానికి చెందిన రాకేశ్(23) బీజీ పూర్తి చేసి ప్రస్తుతం సిద్దిపేటలో కంప్యూటర్ శిక్షణ పొందుతున్నాడు. బుధవారం రాకేశ్ బైక్‌పై ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాలేదు. కుటుంబసభ్యులు రాకేశ్ కోసం బుధవారం రాత్రి, గురువారం ఎంత వెతికినా ఆచూకీ తెలియక పోవడంతో పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా మిస్సింగ్ కేసుగా నమోదు చేసినట్లు ఎస్సై శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు.

మెదక్‌ను చార్మినార్ జోన్‌లో కలపాలి

చిలిపిచెడ్, డిసెంబర్ 28: ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో శశిప్రభ అన్నారు. గురువారం అజ్జమర్రిలో సర్పంచ్ పరశురాంరెడ్డితో కలిసి ప్రజాపాలన కార్యక్రమం ప్రారంభించారు. అదే కార్యక్రమంలో అజ్జమర్రి గ్రామానికి చెందిన నిరుద్యోగులు ప్రజాపాలన దరఖాస్తులతోపాటు మెదక్ జిల్లాను చార్మినార్ జోన్‌లో కలపాలని ఎంపీడీవోకు వినతిపత్రం అందజేశారు.

వినతిపత్రం అందజేత

శివ్వంపేట, డిసెంబర్ 28: మెదక్ జిల్లాను చార్మినార్ జోన్‌లో కలపాలని గురువారం తహసీల్దార్ శ్రీనివాస్‌చారికి, ప్రత్యేకాధికారి నర్సయ్యకు, నాయబ్ తహసీల్దార్ షఫికు ఉసిరికపల్లిలో పలువురు నాయకులు వినతిపత్రం అందజేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో సీనియర్ నాయకులు కృష్ణారావు, గోపాల్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, శేఖర్‌గౌడ్, భిక్షపతిగౌడ్, నర్సింరరావు, దుర్గయ్య, మహేశ్‌గౌడ్, దుర్గేశ్, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి అశోక్ సాదుల తదితరులు ఉన్నారు.